
శుక్రవారం 16 ఆగస్టు 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### ఎన్టీఆర్ ఆశయాలు, బాబు ఆలోచనలతో అభివృద్ధి పథం

- స్వాతంత్ర్య వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో త్రివర్ణ పతాకం ఆవిష్కరణ



14



## పేదవాడు ఆకలితో ఉండకూడదు

**ఇదే అన్న క్యాంటీన్ల లక్ష్యం: సీఎం చంద్రబాబు**

- రూ.5కే భోజనంతో కూలీలు, కార్మికులు, పేదలకు లబ్ధి
- పేదవాడి కడుపు నింపడం కన్నా సంతృప్తి ఏముంటుంది?
- రాష్ట్ర వ్యాప్తంగా 203 క్యాంటీన్లు ప్రారంభిస్తాం
- నిర్వహణకు రోజుకు రూ.53 లక్షల ఖర్చు
- విరాళం అందించేందుకు దాతల ఆసక్తి
- అన్నక్యాంటీన్ల ప్రారంభానికి ఎన్టీఆర్, డొక్కా సీతమ్మే స్ఫూర్తి
- గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- సామాన్యులకు వడ్డించి, కలిసి భోజనం చేసిన చంద్రబాబు, భువనేశ్వరి

4 లో

## బ్రాండ్ ఏపీ.. పునరుద్ధరణే లక్ష్యం

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన
- ఐదేళ్లుగా ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందిస్తాం
- ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం
- పోలవరం పరుగులు పెట్టిస్తాం
- సాగును లాభసాటిగా చేస్తాం
- కక్ష సాధింపులుండవ్, తప్పు చేసినవారిని వదిలేది లేదు
- ప్రజారోగ్యానికి ప్రాధాన్యత
- యువత కోసం నైపుణ్య గణన
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన



- వివరాలు 2, 3 లో..

### పొలిటికల్ పెన్‌కౌంటర్



పేదల ఆకలి చల్లార్చేందుకు కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్లు' ఆరంభిస్తే.. దౌర్భాగ్య వైసీపీ దాన్నీ రాజకీయం చేస్తోంది. 'పైసా వసూల్' కేంద్రాలు ప్రారంభించారంటూ నీలిపత్రిక సాక్షిలో నీచరాతలను వండివార్చింది. ప్రజల రక్తంపిండి ప్యాలెసులు కట్టుకున్న జగన్.. పేదోడి అన్నంముద్దపైనా రాజకీయం చేయడం దిగజారుడుతనానికి నిదర్శనం.

పేదవాడి కడుపుకొట్టి
మెక్కె.. పందికొక్కులు!
అన్నానికి సున్నమంటు
ప్యాలెస్‌గాళ్ల నొక్కులు!?

బీదబిక్కి జనమంటే
జలగన్నకు అలుసు!
రక్తమంత పిండుకుని....
కట్టుకొనెను.. ప్యాలసు!!

నిరుపేదల కంచంపై
రాజకీయ నీచత్వం!?
నీయంతకు దాపురించె
సర్వస్వం.. పోగాలం!!

ఆకలి కేకలు తగదని
చంద్రబాబు సంకల్పం!
కడుపునిండె జలగన్నకు
అది కూడా పరిహాసం!?

-మహాదేవ

## సూపర్ సిక్స్ హామీలకు కట్టుబడి ఉన్నాం!



- తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలుచేస్తాం
- అనవసరమైన నిబంధనలతో పథకాలు తొలగించం
- పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పనులను ప్రారంభిస్తాం
- గుంటూరులో భూగర్భడ్రైనేజ త్వరలో పూర్తి
- మంగళగిరి-తాడేపల్లిలోనూ అండర్ గ్రౌండ్ డ్రైనేజి
- మంగళగిరిలో జ్యుయలరీ పార్కు, వీవర్స్ క్లస్టర్
- స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

- వివరాలు 7 లో..

### పేదరికం లేని రాష్ట్రం.. నా ధ్యేయం

- జనవరిలో జన్మభూమి 2.0 ప్రారంభం
- గుడివాడ ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే కలెక్టర్‌కు ఆదేశాలు

- వివరాలు 5 లో..

### అన్నక్యాంటీన్లకు విరాళాల కోసం ఎస్‌బీఐలో ప్రత్యేక ఖాతా

- అనూహ్య స్పందనతో ప్రభుత్వ నిర్ణయం

- వివరాలు 11 లో..

### అన్న క్యాంటీన్‌ల ప్రారంభ పండుగకు ఏర్పాట్లు పూర్తి

- నేడు ఉదయం 7.30కి క్యాంటీన్లు ప్రారంభించనున్న ప్రజాప్రతినిధులు
- ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి నారాయణ

12 లో

### అర్థవంతమైన చర్చలతోనే చట్టసభలకు గౌరవం

- అమరావతిలో స్వాతంత్ర్య వేడుకలు హర్షణీయం
- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- అసెంబ్లీ ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ

12 లో



## రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా అడుగులు

- ప్రజలు మెచ్చేలా.. భావితరాలకు స్ఫూర్తిగా కూటమి పాలన
- శాంతిభద్రతల పటిష్ఠ అమలుకు ఎక్కడా రాజీపడేది లేదు
- మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేలా నిర్ణయాలు
- లక్షమంది యువతను సేంద్రీయ రైతులుగా తయారుచేస్తాం
- పెట్టుబడులకు వేదికగా పారిశ్రామికవేత్తలకు పూర్తి భరోసా
- ఏపీని అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- గత ప్రభుత్వంలో ప్రజాధనం దోపిడీ చేసిన వారిపై చర్యలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పవన్‌కళ్యాణ్ సందేశం



10 లో

# బ్రాండ్ ఏపీ.. పునరుద్ధరణే లక్ష్యం

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన
- ఐదేళ్లుగా ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందిస్తాం
- ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం
- పోలవరం పరుగులు పెట్టిస్తాం
- సాగును లాభసాటిగా చేస్తాం
- కక్ష సాధింపులుండవ్, తప్పు చేసినవారిని వదిలేది లేదు
- ప్రజారోగ్యానికి ప్రాధాన్యత
- యువత కోసం నైపుణ్య గణన
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన



విజయవాడ(చైతన్యరథం): గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసేతు హిమాచలం అత్యంత ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న వేళ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, త్రివర్ణ పతాక రూపకర్త, మన తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య లాంటి మహనీయులను, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ముందుగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు. గత ఐదేళ్లుగా ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందించేందుకు కట్టుబడి ఉంటామన్నారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవని, అయితే తప్పు చేసినవారిని మాత్రం చట్ట ప్రకారం శిక్షించి తీరతామన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందిస్తున్నాం.సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టాం. 100 రోజుల ప్రణాళిక టార్గెట్‌గా అన్ని శాఖల్లో సమీక్షలు చేస్తున్నాం. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖల్ని పునరుద్ధరిస్తున్నామన్నారు.







## రాజధాని లేని పరిస్థితుల నుంచి..

విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని కూడా లేని పరిస్థితిలో నాడు పాలన ప్రారంభించాం. అటువంటి పరిస్థితి నుంచి ప్రభుత్వాన్ని పట్టాలెక్కించాం. రాజధాని లేని రాష్ట్రమని బాధతో కూర్చోలేదని, సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకొని.. ప్రజలందరూ గర్వించేలా రాజధానికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో 34వేల ఎకరాల భూసేకరణ చేశామని వెల్లడించారు. మాకున్న అనుభవం, ప్రజల సహకారం, కష్టపడే తత్వంతో కొద్ది కాలంలోనే నిలదొక్కుకున్నాం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసుకుని వేగంగా ముందుకుసాగాం.దేశంలో ఎవరూ ఊహించని విధంగా సంస్కరణలతో, సమర్థవంతమైన నిర్ణయాలతో, సరికొత్త పాలసీలతో 13.5 శాతం వృద్ధిరేటుతో దేశంలో టాప్ 3రాష్ట్రాల్లో ఒకటిగా సగర్వంగా నిలబడ్డాం. 120కి పైగా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో నిలిచాం. రూ.16లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించాం. 2014-2019 కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అనూహ్యంగా దూసుకు పోయింది. దేశంలో నాడు ఆంధ్రప్రదేశ్ ఒక పెద్ద బ్రాండ్‌గా ఆవిష్కృతమైందని సీఎం చంద్రబాబు అన్నారు.

## మీ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చుతాం

ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి ఏకపక్షంగా పట్టం కట్టారు. కొత్త ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు, ఆకాంక్షలు పెట్టుకున్నారు. వాటిని నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని మేం తెలియజేస్తున్నాం. గత 5ఏళ్లు ప్రజలు ఏ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కోల్పోయి క్షోభను అనుభవించారో.. ప్రజలకు ఆ స్వేచ్ఛను తిరిగి అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సాక్షిగా ప్రకటిస్తున్నాను. ఒక రకంగా చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మళ్లీ 5 ఏళ్ల తరువాత స్వాతంత్ర్యం లభించింది. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందించి సంస్కరణలకు మానవీయ కోణాన్ని జోడించి పాలన అందించడమే సుపరిపాలన. అలాంటి సుపరిపాలనకు తొలిరోజు నుంచే నాంది పలికింది మన కూటమి ప్రభుత్వం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి విధ్వంస పాలన

120కి పైగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, శాంతి భద్రతలు, అందరికీ ఉపాధి, పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలతో రాష్ట్రం దూసుకుపోతున్న క్రమంలో 2019లో వచ్చిన ఎన్నికల ఫలితాలు రాష్ట్రాన్ని చీకటి మయం చేశాయి. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు కనీవినీ ఎరుగని విధ్వంసాన్ని సృష్టించారు. ప్రజావేదిక ధ్వంసంతో ప్రారంభమైన నాటి విధ్వంస పాలనతో సంపద సృష్టి, ఉపాధి కల్పనా కేంద్రమైన ప్రజా రాజధాని అమరావతిని పురిటిలోనే చంపే ప్రయత్నం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం మాఫియాలతో రూ. లక్షల కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారు. పోలవరం ప్రాజెక్టును నాశనం చేసి రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేశారు. గత ప్రభుత్వం అసమర్థ విధానాలతో రాష్ట్ర అప్పులు రూ.9.74 లక్షల కోట్లకు చేరుకున్నాయి. తలసరి అప్పు రూ.74,790 నుండి రూ.1,44,336కు పెరిగింది. తలసరి ఆదాయం 13.2 శాతం నుండి 9.5 శాతానికి తగ్గింది. గత ప్రభుత్వ విధ్వంస, దోపిడీ విధానాలతో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కి పోయింది. స్టేట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పేరుతో రైతు బజార్లు, కలెక్టర్ కార్యాలయాలు తదితర ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. మద్యం అమ్మకాలపై భవిష్యత్ లో వచ్చే ఆదాయాన్ని సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. రాష్ట్ర విభజన కంటే కూడా 2019 - 24 మధ్య జరిగిన రివర్స్ పాలన వల్లనే రాష్ట్రం ఎక్కువ నష్టపోయిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## పోలవరాన్ని ముందుకు తీసుకెళ్తాం

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం నిర్దిష్ట నిర్ణయాలతో పాలన సాగించబోతున్నాం. నూతన ఆలోచనలతో 15 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. దేవుడి దయ వల్ల సాగునీటి ప్రాజెక్టులకు జులైలోనే జలకళ వచ్చింది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండాయి. సమర్థ నీటి నిర్వహణ ద్వారా అన్ని ప్రాంతాలకు సాగునీరందిస్తాం.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఎప్పుడూ నమ్ముతాం. సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. నాడు ఐదేళ్లలో సాగునీటి రంగంపై రూ.68వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, యజ్ఞం మాదిరిగా పోలవరం ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టించామన్నారు. రైతు ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం. గత ప్రభుత్వ అసమర్థతతో దెబ్బతిన్న పోలవరాన్ని ముందుకు తీసుకెళ్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## యువత కోసం నైపుణ్య గణన

యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు.అందుకే నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. దీంతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా చూస్తాం. గత ప్రభుత్వం నిర్మాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. గత ప్రభుత్వ ఇసుక దోపిడీపై సీఐడీ విచారణ జరిపిస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే

- (మిగతా వివరాలు 3లో)



# బ్రాండ్ ఏపీ.. పునరుద్ధరణే లక్ష్యం

(2వ పేజీ తరువాయి)

ఉచిత ఇసుకపై నిర్ణయం తీసుకున్నాం. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇసుకను ఆర్డర్ చేసుకునే వెసులుబాటు కల్పించాం. మరింత పకడ్బందీగా దీన్ని అమలు చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు, వాళ్లకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, సూపర్ సిక్స్ తో 6 హామీలు ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేశాం. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్ వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. సహజ వనరుల దోపిడీని బహిర్గతం చేస్తాం. నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయించి, అక్రమార్కులను శిక్షించి తీరుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మత ఘర్షణలు, రౌడీయిజం, ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని నిర్మూలించిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానికి ఉందన్నారు. నేడు మళ్లీ లా అండ్ ఆర్డర్‌ను అత్యంత కట్టుదిట్టంగా అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు రావాలంటే శాంతి భద్రతలు బాగుండాలన్నారు. నేరస్థులు రాజకీయ ముసుగులో వచ్చి రౌడీయిజం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో ఎటువంటి రాజకీయ కక్ష సాధింపులకు తావులేదని.. కానీ తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే అవకాశమే లేదని ఈ వేదిక మీద నుంచి ప్రకటిస్తున్నానన్నారు. అవినీతికి పాల్పడి.. ప్రజల ఆస్తులను దోచుకున్న వారి నుంచి ఆ ఆస్తులు చట్టపరంగా తిరిగి రాబట్టి ప్రజలకు అందేలా చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

వైద్య, ఆరోగ్య శాఖలో 2014 నుంచి 2019 వరకు నాటి పాలనలో అనుసరించిన ఉత్తమ విధానాలు అన్నీ మళ్లీ అమలు చేయాలని ఇప్పటికే నిర్ణయించామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తామన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిలు దశలవారీగా చెల్లిస్తున్నామన్నారు. టెలీ మెడిసిన్‌ను విస్తృత పరిచి మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఫీడర్ అంబులెన్స్‌ల వ్యవస్థను మళ్లీ బలోపేతం చేస్తామని... గిరిజన గర్భిణులను వసతి కేంద్రాలకు తరలించి పౌష్టికాహారం అందిస్తామని వెల్లడించారు. ఎన్టీఆర్ బేబీ కిట్స్‌ను తిరిగి ప్రవేశ పెడతామన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెరగడానికి ధరల భారం పడకుండా చూస్తున్నామని సీఎం అన్నారు.



## ధరలు నియంత్రిస్తాం

గత ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను కూడా అవినీతికి కేంద్రంగా మార్చుకుందని విమర్శించారు. రేషన్ వ్యవస్థను సర్వనాశనం చేసిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో పేదలు అల్లాడిపోయారని...అందుకే కూటమి ప్రభుత్వం మళ్లీ పౌరసరఫరాల శాఖను బలోపేతం చేస్తోందన్నారు. నిత్యావసరాల ధరలను నియంత్రిస్తామన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## జనాభా వృద్ధిపై దృష్టి

ప్రస్తుత సమాజంలో మారుతున్న పోకడలకు అనుగుణంగా దేశంలో జనాభా పెరుగుదలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటి వరకు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టామని.. అయితే నేడు జనాభా వృద్ధిపై దృష్టి పెట్టాలని.. లేకపోతే రానున్న రోజుల్లో వృద్ధుల సంఖ్య పెరిగి పనిచేసే వాళ్ల సంఖ్య తగ్గుతుందన్నారు. ఇది దేశ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ కారణంగా జనాభా నియంత్రణ నుంచి జనాభా సమతుల్యత దిశగా అడుగులు వేసేందుకు నిర్ణయించామన్నారు. అందుకే ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులన్న నిబంధనను తొలగించామన్నారు.



## టెక్నాలజీ సమర్థ వినియోగంతో అద్భుతాలు

టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగిస్తే పాలనలో అద్భుతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. పేదల బతుకుల్లో పెను మార్పులు తేవచ్చన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచవచ్చన్నారు. టెక్నాలజీకి ఉత్తమ ప్రభుత్వ పాలసీలు తోడైతే అనూహ్యమైన విజయాలు సాధించవచ్చన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను సమర్థవంతంగా వినియోగించుకుని సత్వర, పారదర్శక పాలన అందించవచ్చన్నారు. పీ4తో పేదరిక నిర్మూలన చేయవచ్చన్నారు. జీరో పావర్టీ కోసం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు. పేదరికం లేని సమాజం టీడీపీ విధానమని స్పష్టం చేశారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా పేదరికాన్ని తగ్గించవచ్చని సీఎం చంద్రబాబు అన్నారు.

## అన్ని వర్గాలకు సమన్యాయం

ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో సోషల్ ఇంజనీరింగ్ ద్వారా అన్ని వర్గాలకు సమ న్యాయం చేసి తిరుగులేని ఫలితాలు సాధించామన్నారు. ఈ క్రమంలో ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలు చేశామని.. నేడు సుప్రీం కోర్టు తీర్పుతో వర్గీకరణకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు గతంలో ఇచ్చిన పథకాలను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన ఆదరణ, ముందడుగు, చైతన్యం, రోష్నీ వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. మహిళల భద్రత, ఆత్మ గౌరవానికి పెద్ద పీట వేస్తామన్నారు. అందరికీ న్యాయం జరగాలి అనే తమ విధానానికి కట్టుబడి ఉంటామని తేల్చిచెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణం ఒక దీక్షలాగా, ఒక తపస్సులాగా చేయాలన్నారు. ఇందుకు మనమందరం కంకణబద్ధులం కావాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతి నెంబర్-1 గా చేయాలనే సంకల్పానికి ప్రజల సహకారం కోరుతున్నానన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## గత పాలకుల విధ్వంసం

రాజ్యాంగం ఎంత మంచిదయినా అది అమలు చేసేవాడు మంచివాడు కాకపోతే అది చెడు ఫలితాలను ఇస్తుంది. రాజ్యాంగంతో పాటు ఇప్పుడు పాలకులూ మంచివారే కాబట్టి ప్రజలకు నూటికి నూరుశాతం మంచే జరుగుతుంది. మంచి చేసే మా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం (వైసీపీ) రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని, బాధితులనే నిందితులను చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. నియంత పోకడలు, పరదాల పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారన్నారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు దోచుకున్నారని, గత ప్రభుత్వంలో ఇసుక అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామన్నారు.

## పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం

2014-19 నాటి పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని అమలు చేయడానికి నిర్ణ యించామని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. ప్రభుత్వమే నేరుగా కాలేజీల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు జమచేస్తుందన్నారు. దీంతో విద్యార్థులకు ఎటువంటి ఫీజుల సమ స్యలు ఉండవని అన్నారు. బోధనపై దృష్టి పెట్టడం కోసం టీచర్లపై.. అనవసర యాప్‌ల భారం తొలగించామని చెప్పారు.









# పేదవాడు ఆకలితో ఉండకూడదు

## ఇదే అన్న క్యాంటీన్ల లక్ష్యం: సీఎం చంద్రబాబు



- రూ.5 కే భోజనంతో కూలీలు, కార్మికులు, పేదలకు లబ్ధి
- పేదవాడి కడుపు నింపడం కన్నా సంతృప్తి ఏముంటుంది?
- రాష్ట్ర వ్యాప్తంగా 203 క్యాంటీన్లు ప్రారంభిస్తాం
- నిర్వహణకు రోజుకు రూ.53 లక్షల ఖర్చు
- విరాళం అందించేందుకు దాతల ఆసక్తి
- అన్నక్యాంటీన్ల ప్రారంభానికి ఎన్టీఆర్, డొక్కా సీతమ్మే స్ఫూర్తి
- గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- సామాన్యులకు వడ్డించి, కలిసి భోజనం చేసిన చంద్రబాబు, భువనేశ్వరి



గుడివాడ (చైతన్యరథం): పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే అన్న క్యాంటీన్ల లక్ష్యం.. ఈ క్యాంటీన్లు శాశ్వతంగా, నిరంతరాయంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో తొలుతగా కృష్ణాజిల్లా గుడివాడలో సతీమణి భువనేశ్వరితో కలిసి గురువారం అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... 4వ సారి సీఎం అయ్యాక ఎన్నో కార్యక్రమాలు చేపట్టా.. అన్న క్యాంటీన్ లాంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున క్యాంటీన్లు ప్రారంభించి నిజమైన దేవుళ్లయిన సామాన్య ప్రజల దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉంది. అన్న క్యాంటీన్ ప్రారంభించినప్పుడు భోజనం చేయడానికి వచ్చిన వారి అభిప్రాయాలు విన్నాక సంతోషంగా ఉంది. ఎన్టీఆర్ మొదటి సారి ఎమ్మెల్యే అయిన ఈ గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించా. ఎన్టీఆర్ పుట్టిన ఈ ప్రాంతంలో ఎవరూ ఆకలితో ఉండకూడదని కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గుడివాడకు టీడీపీ ఎప్పుడూ రుణపడి ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భోజనం చేయడానికి వచ్చిన వారికి సీఎం చంద్రబాబు, భువనేశ్వరి స్వయంగా వడ్డించారు. వారితో కలిసి భోజనం చేసి కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్కరిని పలకరించి వారి కుటుంబ పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పేరుమార్చుకుని అన్నం పెట్టాలన్నా పట్టించుకోలేదు

ప్రతి ఒక్కరం జానెడు పొట్టకోసమే బతుకుతాం. డొక్కా సీతమ్మ ఆ రోజుల్లోనే ఆకలితో తన వద్దకు వచ్చేవారికి ఏ సమయంలోనైనా అన్నం పెట్టేవారు. అందుకే డొక్కా సీతమ్మ శాశ్వతంగా గుర్తున్నారు. ఎన్టీఆర్ మొదటి సారి సీఎం అయ్యాక తిరుపతి వచ్చి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. దానికి ట్రస్ట్ కూడా ఏర్పాటు చేశారు. దర్శనానికి వచ్చిన వారు విరాళాలు కూడా ఇస్తున్నారు. టీటీడీకి నిధుల ఖర్చులేకుండా ట్రస్ట్‌కు వచ్చిన విరాళాలతో రోజూ భోజనం పెడుతున్నారు. 2018లో నేను అన్న క్యాంటీన్లు ప్రారంభించా. అన్నం అందరికీ అవసరం. రోజువారి సంపాదనలో రూ.100లు భోజనానికే సరిపోతే కుటుంబాన్ని పోషించడం కష్టంగా ఉందని బాధపడేవారు. అందుకే రూ.15లతో మూడు పూటలా ఆహారం పెట్టే కార్యక్రమాన్ని చేపట్టాం. 203 అన్న క్యాంటీన్లు నాడు ప్రారంభించాం. రోజూ 1.41 లక్షల మంది చొప్పున టీడీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి 4.60కోట్ల మందికి ఆహారం అందించాం. ఇందుకుగాను రూ.130 కోట్లు ఖర్చు పెట్టాం. మంచి కార్యక్రమాలను కొనసాగించాల్సిన గత ప్రభుత్వం రాగానే అన్న క్యాంటీన్లను మూసేసింది. పేరు మార్చుకుని నచ్చిన పేరు పెట్టుకుని అన్నదానం కొనసాగించాలని అడిగినా పట్టించుకోలేదు. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు భోజనం పెట్టేందుకు ముందుకు వస్తే దుర్మార్గంగా వ్యవహరించి వారిపై దౌర్జన్యం చేశారు. అన్నంపెట్టే వారిని కూడా పెట్టనీయలేదు. అనాడు మంచి బిల్డింగ్‌తో మంచి ప్రదేశాల్లో క్యాంటీన్లు నిర్మించాం. ఆహారం కూడా నాణ్యతతో అందించాం. నేడు క్యాంటీన్ల పున:ప్రారంభంతో ఆటో డ్రైవర్లు, వీధి వ్యాపారులు, షాపుల్లో పని చేసేవారిలో ఆనందం వ్యక్తమవుతోంది. తొలిరోజు 100 క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం... సెప్టెంబర్ నెల చివరి నాటికి 203 క్యాంటీన్లు అందుబాటులోకి తెస్తాం. గిరిజన ప్రాంతాల్లో అన్ని మండలాల్లో క్యాంటీన్లు ఏర్పాటుచేస్తాం. ఒక్కో క్యాంటీన్ నుండి రోజుకు 350మందికి ఆహారం అందించి... రద్దీని బట్టి పెంచుతామని సీఎం చంద్రబాబు చెప్పారు.

### అన్నక్యాంటీన్ల నిర్వహణకు రోజుకు రూ.53 లక్షల ఖర్చు

ఒక్కో క్యాంటీన్‌కు రోజుకు రూ.26,256లు ఖర్చు అవుతుంది. 100క్యాంటీన్లకు రూ.26లక్షలు ఖర్చు అవుతుంది. 203క్యాంటీన్లకు రూ.53.28లక్షలు ఖర్చు అవుతుంది. సంవత్సరానికి రూ.200కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. కానీ గత ప్రభుత్వం పేదవాళ్ల పొట్టగొట్టింది. అన్న క్యాంటీన్లు ఎందుకు మూసేశారు? అన్న క్యాంటీన్ పెత్తందారులదా.. గత ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అల్పాహారానికి రూ.22, మధ్యాహ్నా, రాత్రి భోజనానికి కలిపి రూ.68ల ఖర్చుతో మూడు పూటలకు రూ.90లు అవుతుంది. తినేవారు రూ.15చెల్లిస్తే మిగతా రూ.75ప్రభుత్వం, దాతలు ద్వారా ఖర్చుచేస్తాం. 203 అన్నక్యాంటీన్లకు రూ.53 లక్షలు ఖర్చు అవుతుంది. అన్నక్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే బాధ్యతను అక్షయపాత్రకు అప్పగించాం. ఆ సంస్థ ఇప్పటికే 23 లక్షల మందికి రోజూ మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తోంది. అన్నక్యాంటీన్లకు ఆహారం సరఫరా కోసం 11 కిచెన్లను ఏర్పాటు చేశారు. పెనుమత్స శ్రీనివాస రాజు, నారా భువనేశ్వరి రూ.1 కోటి చొప్పున విరాళం ఇచ్చారు. అన్నిదానాల కంటే అన్నదానం పవిత్రమైంది... ఇదొక మంచి పుణ్యకార్యక్రమం. రాష్ట్రంలో ఉండే దాతలకు పిలుపునిస్తున్నా... క్యాంటీన్లకు తోచిన స్థాయిలో విరాళాలు అందించండి. మీ ఇంట్లో శుభకార్యాల సమయంలో కొంత మొత్తం అన్నక్యాంటీన్లకు విరాళం ఇవ్వాలని సీఎం చంద్రబాబు కోరారు.

### సంకల్పంతో పనిచేయాలి

23 ఏళ్ల తర్వాత మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటాం. ఈ 23 ఏళ్లపాటు మనం సంకల్పం తీసుకుని పనిచేస్తే మన దేశం అగ్రదేశంగా తయారవుతుంది. 2019లో కూడా మన ప్రభుత్వం వచ్చి ఉండుంటే మన రాష్ట్రం మంచి స్థాయిలో ఉండేది. నాడు 120 సంక్షేమ పథకాలు ప్రారంభించి, జీఎస్డీపీని 13.5శాతం పెంచాం.దీంతో పేదల తలసరి ఆదాయం పెరిగింది. 2019లో ప్రజల ఆలోచన మారి ఒక సైకోను తెచ్చారు. అప్పటి నుండి ప్రజలపై గుద్దుడు, బూతులు ప్రారంభమయ్యాయి. మాట్లాడితే బూతులే... ఆడబిడ్డలపైనే సోషల్ మీడియాలో వికృత పోస్టులు పెట్టారు. అన్నీ మాఫియాలే కొనసాగాయి. దొరికింది దోచేవారు. ఇసుక, లిక్కర్ మాఫియా నడిపారు... ఆఖరికి రేషన్ బియ్యం కూడా మాఫియా చేశారు. క్యాసినో కూడా ఆడించారు... ఎందుకు ఆడించారంటే దాడులు చేశారు. అసెంబ్లీలో కూడా బూతులు మాట్లాడారు. అందుకే శాసన సభను మళ్లీ గౌరవ సభగా మార్చిన తర్వాతే వస్తానని చెప్పి ఇప్పుడు అసెంబ్లీని గౌరవసభగా మార్చామని సీఎం అన్నారు.

### భగవంతుడిచ్చిన శక్తితో ప్రజల జీవితాలు మార్చుతా

'రాష్ట్రంలో ఇప్పుడు భూకబ్జాలు కనబడుతున్నాయా? మీరంతా స్వేచ్ఛగా జీవిస్తున్నారు. గత ఐదేళ్లు కనీసం స్వేచ్ఛగా మాట్లాడుకోలేకపోయారు. ఆ వ్యక్తిని(జగన్) చూసి నవ్వితే కొడతారు...ఏడ్చినా కొడతారు. ఇంట్లో నుండి బయటకు రావాలంటే హౌస్ అరెస్టులు చేస్తారు. ఆయన వచ్చి ఉంటే చెట్లు నరికి పరదాలు కట్టేవారు...నేను చెట్లు నరికించలేదు... పరదాలు కట్టించ లేదు. రచ్చబండే నాకు వేదిక అని చెప్పా. సింపుల్ గవర్నమెంట్.... ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానం. మీలో ఒకడిగా తిరుగుతా...మీ సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరిస్తా. భగవంతుడు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి మీ జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా. ఇప్పుడు కొందరు ఒక బిడ్డనే కంటున్నారు...కొందరు కనడం లేదు. రానురాను జనాభా తగ్గుతోంది...వృద్ధుల సంఖ్య పెరిగి పని చేసే వారి సంఖ్య తగ్గుతోంది. ఎన్ని డబ్బులు ఉన్నాయనేదానికంటే ఎంత మంది పిల్లలుంటే అంత సంపద వస్తుంది. జనాభా నియంత్రించాలని ఒకప్పుడు నేనే చెప్పాను. చనిపోయే వారి సంఖ్య పెరుగుతోంది. యువత తగ్గుతోంది...ఇది ప్రమాదం...దీన్ని నివారించాలి. నేను పేదల కోసమే పని చేస్తా. పేదరికం లేని గ్రామాలను తయారు చేస్తాం. రాష్ట్రంలో పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొద్దిమందికే పరిమితం కాకూడదు.. ప్రతి ఒక్కరూ సంపద అనుభవించాలి. పై స్థాయిలో ఉండే 20 శాతం మంది కిందస్థాయిలో ఉండే 20 శాతం మందిని ఆదుకుంటే వారు ఆర్థికంగా పైకొస్తారు. నా జీవితాంతం ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరిక నిర్మూలన చేసేవరకు కష్టపడతా. ఏ పని చేసినా పేదల ఆదాయం పెంచడం కోసమే ఆలోచిస్తా..మీ జీవన ప్రమాణాలు పెంచుతాం. గతంలో కరెంట్ కావాలంటే ఎక్కడినుండో వచ్చేది...కానీ ఇప్పుడు ఇంటివద్దే విద్యుత్ తయారు చేసే విధానం చేపడతాం. సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. మీ అవసరాలకు పోను మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు.

### విరాళాలకు ప్రత్యేక ఖాతా

అన్న క్యాంటీన్లకు దాతలు విరాళాలు ఇవ్వాలి. మంచి కార్యక్రమాన్ని ప్రోత్సహించేందుకు అందరూ ముందుకు రావాలి. అన్నక్యాంటీన్ల విరాళాలకు ముందుకొచ్చే వారికోసం గుంటూరు చంద్రమౌళి నగర్, ఎస్‌బీఐలో 37818165097 నెంబరుతో ఖాతా ప్రారంభించాం. మా ప్రభుత్వం అందరికీ 24 గంటల పాటు అందుబాటులో ఉంటుంది. ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.



# పేదరికం లేని రాష్ట్రం.. నా ధ్యేయం






- జనవరిలో జన్మభూమి 2.0 ప్రారంభం
- గుడివాడ ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- అన్న క్యాంటీన్ ప్రారంభించి చిరువ్యాపారులతో సీఎం మాటామంతీ
- సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే కలెక్టర్‌కు ఆదేశాలు

గుడివాడ(చైతన్యరథం): పేదలకు కడుపునిండా తిండి పెట్టడం జీవితంలో సంతృప్తినిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీని పేదరికం లేని రాష్ట్రంగా అభివృద్ధి చేయటమే తన ధ్యేయమన్నారు. పేదరిక నిర్మూలన జరిగేవరకు శక్తివంచన లేకుండా కష్టపడతానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సతీమణి నారా భువనేశ్వరితో కలిసి గురువారం గుడివాడలో తుమ్మల సీతారామపురం మున్సిపల్ పార్క్‌లో అన్న క్యాంటీన్ పునః ప్రారంభించి, పేదలకు ఆహార పదార్థాలు వడ్డించారు. వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులతో కలసి ముఖ్యమంత్రి దంపతులు భోజనం చేస్తూ వారు చేస్తున్న వృత్తులు వ్యాపారాలు, వారి కుటుంబాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గతంలో తాము అన్న క్యాంటీన్ వల్ల ఎలా ప్రయోజనం పొందామో ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ జన్మస్థలం, తొలిసారిగా ఎమ్మెల్యే అయిన గుడివాడ నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ రుణపడి ఉంటుందన్నారు. వచ్చే జనవరిలో జన్మభూమి 2.0 ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మళ్లీ గ్రామాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, మెరుగైన సేవలు అందిస్తామన్నారు. దేశంలో ఏపీని నెంబర్ వన్ రాష్ట్రంగా, ప్రపంచంలో తెలుగుజాతిని నెంబర్ వన్ జాతిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు దాతృత్వం కలిగి ఉండాలని, వ్యాపార వర్గాలు తమకు వచ్చిన లాభాలలో కనీసం 5 శాతం దాతృత్వానికి వ్యయం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, గుడివాడ, అవనిగడ్డ, పెడన, పామర్రు, పెనమలూరు, గన్నవరం శాసనసభ్యులు వెనిగండ్ల రాము, మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావులు అందరూ కలిసి అన్న క్యాంటీన్లకు 50 లక్షల రూ.లు విరాళం అందజేస్తామన్నారని ముఖ్యమంత్రి ప్రకటించి, వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే దండమూడి చౌదరి 5,07,779/- విరాళం అందజేసి ప్రతి ఏడాది ఇదే మొత్తం విరాళంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోటి రూపాయలు చొప్పున విరాళం అందజేసిన శ్రీనివాసరాజు, నారా భువనేశ్వరిని ముఖ్యమంత్రి చంద్రబాబు శాలువ, మెమెంటోలతో సత్కరించారు.

## పేదలు, చిరువ్యాపారులతో సీఎం మాటామంతీ

తొలుత ముఖ్యమంత్రి వివిధ వృత్తులు చిరు వ్యాపారాలు చేసుకుంటున్న పేదలతో మాట్లాడి అన్న క్యాంటీన్ల వల్ల ఉపయోగం ఏమిటి అని ప్రశ్నించగా, గతంలో అన్న క్యాంటీన్‌ల వల్ల వారు పొందిన ప్రయోజనాలు ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి వారి జీవన పరిస్థితులు కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.




వలివర్తిపాడుకు చెందిన రేమల్లి రజనీకాంత్ అనే ఆటో డ్రైవర్ గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం పొంది ఆటో ఓనర్ అయ్యానని తెలుపగా డీజిల్ ఆటోకు ఎంత వ్యయం అవుతుంది, ఎంత ఆదాయం వస్తుందో ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డీజిల్ ఆటోను ఎలక్ట్రిక్ వాహనంగా మార్చుకుంటే ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని, నీ వాహనంతోనే ఈ విధానం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. రజనీకాంత్‌ను నీ పిల్లలు ఏం చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశ్నించగా, ఆటో తోలి మా అబ్బాయిని బీటెక్ చదివించానని, ఇప్పుడు అతను సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడని, చెల్లికి ఫీజు కట్టి బీడీఎస్ డాక్టర్ కోర్స్ చదివిస్తున్నాడని రజనీకాంత్ తెలుపగా, ముఖ్యమంత్రి అతని కొడుకు రవితేజను మనస్ఫూర్తిగా అభినందించారు.

తమ్మిశెట్టి నాగమణి అనే మహిళ సమీప గ్రామాలకు ఆటోల్లో వెళ్లి గిల్టు నగలు విక్రయించి జీవనం సాగిస్తున్నట్లు తెలుపగా, ఆటోలకు చాలా వ్యయం అవుతుంది, మోపెడ్ ఇస్తే నేర్చుకుంటావా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించి, ఈమెకు ఇంట్లోనే చార్జింగ్ చేసుకునే ఎలక్ట్రిక్ టూవీలర్ అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

అంగడిలో పనిచేస్తూ ముగ్గురు ఆడపిల్లలను చదివించుకుంటున్న వాసంశెట్టి విజయలక్ష్మికి, చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న ఆదిశేషుకు కూడా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆర్థిక సహాయం అందించి, మెరుగైన ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్న క్యాంటీన్ పున: ప్రారంభం గొప్ప కార్యక్రమమని అభివర్ణిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, డైరెక్టర్ హరి నారాయణన్, సీఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్న, హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ సీఈవో కౌంతేయ దాస, పురపాలక శాఖ రీజనల్ డైరెక్టర్ సిహెచ్ నాగ నరసింహారావు, గుడివాడ ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.






పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### జెండా సాక్షిగా..!!

[illegible]

# అందుబాటులోకి అన్న క్యాంటీన్లు..

# పేదోడికి పట్టెడన్నం!

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

## మాటకు మాట



చంద్రబాబు విధానాలు ఎలా ఉంటాయో మరోసారి ప్రజలకు క్లియర్‌గా అర్థమైంది: కాకాణి గోవర్థన్ రెడ్డి



[illegible]

చైతన్యరథం

# సూపర్ సిక్స్ హామీలకు కట్టుబడి ఉన్నాం!

గుంటూరు(చైతన్యరథం): రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వాన ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న ఈ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రజలందరి కళ్లల్లో ఆనందం కనబడుతోందని, ఇచ్చిన మాట ప్రకారం సూపర్-6 హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన మంత్రి లోకేష్..జిల్లా ప్రజల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా యంత్రాంగం తయారు చేసిన అభివృద్ధి శకటాలను వీక్షించి, ఉత్తమ శకటాలకు అవార్డులు అందజేశారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి, ఉత్తమ స్టాళ్లకు అవార్డులు అందించారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు, ప్రజాసంఘాలకు మాట్లాడే స్వేచ్ఛ, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు వచ్చిందన్నారు. చంద్రబాబు హామీలకు షరతులు ఉండవు. అనవసరమైన నిబంధనలతో సంక్షేమ కార్యక్రమాలు తొలగించం. ఏడాదికి రూ.250 పెంచడం కాదు... ఒకే సారి వెయ్యి రూపాయిలు పెంచి రూ.4వేల పెన్షన్ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ప్రకటించి 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. తల్లికి వందనం పథకాన్ని అమలుచేస్తాం,ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలు ఉంటే అంతమందికీ ఇస్తాం. యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం. మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కాబోతుంది. పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు గురువారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల సాయం అందిస్తాం, చేనేత వస్త్రాలకు జీఎస్టీ రద్దుపై కేంద్రంతో చర్చిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## త్యాగధనుల పుట్టినిల్లు గుంటూరు జిల్లా!

గుంటూరు జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మాకొద్దీ తెల్లదొరతనం.. పాటతో స్వాతంత్ర్య పోరాటంలో కదంతొక్కిన ప్రజాకవి గరిమెళ్ల సత్యనారాయణ ఈ నేలపైనే జన్మించారు. పెదనందిపాడులో సహాయ నిరాకరణ ఉద్యమం,సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలి పట్టణాల్లో ఆందోళనలు చేపట్టారు. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో తెనాలికి చెందిన ఏడుగురు ప్రాణ త్యాగాలు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం తెలుగునేల ఎన్నో త్యాగాలు చేసింది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులు,అమరవీరులకు నా నివాళులు అర్పిస్తున్నాను. దేశం అంటే భక్తి ఉండాలి.తల్లిదండ్రులు అంటే ప్రేమ ఉండాలి. ఉపాధ్యాయులంటే గౌరవముండాలి. ఎన్నో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చూసాను. కానీ ఈ రోజు జరుగుతున్న ఈవేడుకలు నాకు జీవితాంతం గుర్తుంటాయి. శాంతి, అహింసే ఆయుధాలుగా మహాత్మా గాంధీ మార్గంలో మనం స్వాతంత్ర్యం సాధించుకున్నాం.మొన్న జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు శాంతి, అహింసే ఆయుధాలుగా స్వేచ్ఛ సాధించుకున్నారని మంత్రి లోకేష్ అన్నారు.

- తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలుచేస్తాం
- అనవసరమైన నిబంధనలతో పథకాలు తొలగించం
- పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పనులను ప్రారంభిస్తాం
- గుంటూరులో భూగర్భడ్రైనేజి త్వరలో పూర్తి
- మంగళగిరి - తాడేపల్లిలోనూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ
- మంగళగిరిలో జ్యుయలరీ పార్కు, వీవర్స్ క్లస్టర్
- స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



## మంగళగిరిలో జ్యుయలరీ పార్కు ఏర్పాటు చేస్తాం

మంగళగిరిలో జెమ్స్, జ్యుయలరీ పార్కు, వీవర్స్ ఫౌండేషన్ క్లస్టర్ ఏర్పాటుచేస్తాం. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఇప్పటివరకు 320 ఎంఎస్ఎంఈల ద్వారా 34కోట్లరూపాయల పెట్టుబడితో 725 మందికి ఉపాధి కల్పించాం. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ కింద ఇప్పటి వరకు 263 యూనిట్లకు 197లక్షల రూపాయులు వివిధ రాయితీలు ఇచ్చాం. పిఎంఇజిపి కింద 41యూనిట్లకు 318 లక్షల మార్జిన్‌మనీ సబ్సిడీ ఇచ్చాం. తెనాలిలో దాల్ మిల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రధానమంత్రి చేనేత ముద్రాయోజన క్రింద ఈ ఆర్థిక సంవత్సరములో 110 మంది లబ్ధిదారులకు 1.07కోట్ల రూపాయల రుణం మంజూరైంది. చేనేత రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నాం. దేశంలోనే తొలిసారిగా నైపుణ్యగణన చేపడుతున్నాం.జిల్లాలోని ఎంబిటిఎస్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజిలో స్కిల్ డెవలప్‌మెంట్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉచిత ఇసుక విధానం అమల్లోకి తీసుకొచ్చాం. ఉచిత ఇసుక విధానాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతాం. బలహీన వర్గాల వారిని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి అనేక ప్రణాళికలు అమలుచేస్తున్నాం. 2024 కేంద్ర వార్షిక బడ్జెట్ లో రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయులు కేటాయించారు. సిఆర్‌డిఎ పర్యవేక్షణలో రాజధాని నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన చేపడు తున్నాం. నల్లపాడు-బీబీనగర్ స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ డబ్లింగ్‌ను, అమరావతి మీదుగా ఎర్రుపాలెం, నంబూరు స్టేషన్‌ల మధ్య కొత్తగా నిర్మించే రైల్వే బ్రాడ్ గేజ్‌లైనుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టుగా ప్రకటించింది.ఈ ప్రాజెక్టుల కోసం భూసేకరణ పూర్తిచేసి, పనులు ప్రారంభించానికి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు.

## రైతులకు అండగా ప్రజాప్రభుత్వం

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రజాప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగానిలుస్తోంది. జిల్లాలో 92,000 హెక్టార్లలో సాగవుతున్న వివిధ పంటలను ఈ-పంట యాప్ ద్వారా నమోదుచేశాం.ఇప్పటి వరకు 4,488క్వింటాళ్ళ నాణ్యమైన విత్తనాలు అందించాం. 22,754టన్నుల ఎరువులు రైతులకు సరఫరా చేస్తున్నాం.భూసార పరీక్షలు జరుగుతున్నాయి. పిఎం కిసాన్ పథకం క్రింద 85,400మంది రైతు కుటుంబాలకు 17వవిడత ఆర్థిక సహాయం రూ.17 కోట్లు అందించాం. ఈ సీజన్‌లో జిల్లాలో 29వేల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల ద్వారా 30కోట్ల రూపాయల రుణాలు ఇచ్చాం.జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి నిధులిచ్చాం. జిల్లాలోని 10 రైతుబజార్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన కూరగాయలను తక్కువ ధరకు అందిస్తున్నాం. గుంటూరు, తెనాలి,దుగ్గిరాల మార్కెట్ యార్డుల్లో ఈ ఏడాది జులై నాటికి 35,186 మంది రైతులకు చెందిన 3,46,017 క్వింటాళ్ళ పంటలను ఈ-నామ్ ద్వారా విక్రయించారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు పథకం ద్వారా జిల్లాలోని 6,689మంది రైతులకు 20 కోట్లు రుణాలు మంజూరు చేశాం.

7 నియోజకవర్గాల్లో యానిమల్ డిసీజ్ డయాగ్నస్టిక్ లేబ రేటరీల ద్వారా 12,400 పశువులకు పరీక్షలు చేసి తగిన చికిత్స అందించాం. ఖరీఫ్ సీజన్లో జిల్లాలోని 2లక్షల ఎకరాల ఆయకట్టుకు 24 టిఎంసిల సాగునీరు అందించేలా ప్రణాళికను తయారు చేశాం. గుంటూరు ఛానల్ ఆధునీకరణ పనులకు 652 కోట్ల రూపాయలు మంజూరు చేశాం. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 9 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నాం. జిల్లాలో పిఎం మత్స్య సంపద యోజన(పీఎంఎంఎస్‌వై) కింద సబ్సిడీపై మోపెడ్లు, ఐస్ బాక్సులు, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్ వాహనాలను అంద జేశాం. పౌరసరఫరాల శాఖ ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించి.. బియ్యం, కందిపప్పు తక్కువ ధరకే అందిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## తల్లికి వందనం పథకాన్ని అమలుచేస్తాం

తల్లికి వందనం పథకాన్ని అమలుచేస్తాం. జిల్లాలో 1 నుంచి 10వతరగతి వరకు చదువుతున్న 2,95,542 విద్యార్థులలో అర్హులైన విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకంలో భాగంగా ఒక్కో విద్యార్థికి రూ. 15వేలు ఇస్తాం. ఎపి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్కీమ్‌లో భాగంగా 99,150మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ అందించాం. మన బడి - భవిష్యత్తులో భాగంగా 562 పాఠశాలల్లో 204 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి.1071 పాఠశాలలలో రోజుకి సుమారు 73,000 మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అందజేస్తున్నాం. జిల్లాలో పిఎం మాతృ వందన యోజన పథకం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అప్ గ్రేడేషన్ చేపట్టాం. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం. నాబార్డ్ నిధులతో ఆస్పత్రి భవనాల నిర్మాణం సాగుతోంది. గుంటూరు మెడికల్ కాలేజిలో 40కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి చేతులు మీదుగా ప్రారంభమైన మంగళగిరి ఎయిమ్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. 1480 అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చిన్నారులకు, గర్భిణులు, పాలిచ్చే మహిళలకు పోషకాహారం అందిస్తూ, ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఒకేసారి రూ. 4వేలకు పెంచాం. దివ్యాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాం. శాశ్వత వైకల్యంతో బాధపడే వారికి రూ.15వేల పెన్షన్ ఇస్తున్నాం. కిడ్నీ బాధితులకు పెన్షన్ రూ.10వేలకి పెంచి ఇంటి వద్దే అందిస్తున్నాం. జిల్లాలో ఈ నెల 1వ తేదిన 2,60,192 మంది పింఛనుదారులకు 110కోట్ల 69 లక్షల రూపాయలను 4,840 మంది సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పంపిణీ చేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో 29లక్షల పనిదినాలు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 29లక్షల పనిదినాలు కల్పించడం లక్ష్యంగా నిర్దేశించుకుని, ఇప్పటికే 20.85 లక్షల పనిదినాలు కల్పించాం. వేతనదారులు 52కోట్ల రూపాయల లబ్ధి పొందారు. జిల్లాలో ఆసియన్ బ్యాంకు నిధులు, పిఎంజిఎస్‌వై-3, ఎస్‌డిఆర్‌ఎఫ్, నాబార్డ్ గ్రాంటు క్రింద 115కోట్ల రూపాయల అంచనా విలువతో 378 కి.మీ.ల రహదారుల నిర్మాణ పనులు చేపట్టాం. జల్ జీవన్ మిషన్ ద్వారా 2025నాటికి, జిల్లాలో 454 గ్రామాలకు ఇంటింటి కుళాయి కనెక్షన్లు అందించేందుకు 194.28 కోట్ల రూపాయలు మంజూరు చేశాం. జిల్లాలో అదనంగా 94 చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాలను నిర్వహణలోనికి తీసుకు వస్తాం. జిల్లాలో 248 కోట్ల రూపాయల అంచనాతో 232కి.మీ.ల రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. జిల్లాలోని 14 ప్రాంతాల్లో గురువారం నుండి అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. మున్సిపాలిటీ పరిధిలో నీటికొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలో 903 కోట్ల రూపాయలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి స్కీమ్ పనులు త్వరలో పూర్తి చేస్తాం. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో అండర్ గ్రౌండ్స్ డ్రైనేజ స్కీమ్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశాం.గుంటూరు నగరంలో ట్రాఫిక్ నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలోని సుమారు 20వేల వ్యవసాయ పంపుసెట్లకు ఉచితంగా ఒకే విడత 9 గంటల పగటి పూట నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం. జిల్లాలో 75,228 మంది ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు 40 కోట్ల రూపాయలతో జగజ్జీవన్ జ్యోతి పథకం ద్వారా ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.



## వికసిత్ ఆంధ్ర కోసం ప్రణాళికాబద్ధంగా కృషి

ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ 2047 స్ఫూర్తితో వికసిత్ ఆంధ్ర 2047 లక్ష్య సాధనకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రణాళికా బద్ధంగా పనిచేస్తున్నాం. డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి అక్టోబర్ 2వ తేదీన ఆవిష్కరిస్తాం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకున్నాం.

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సహకారం అందిస్తున్న ప్రజా ప్రతినిధులకు జిల్లా ప్రజల తరఫున ప్రత్యేకకృతజ్ఞతలు. అమరులైన స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు, జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న జిల్లా కలెక్టరు, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న ఎస్పీ, సత్వర న్యాయ సేవలంది స్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయాధిపతులు, వారి యంత్రాంగానికి నా ప్రత్యేక అభినందనలు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు, అనధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకర్లకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేష్, జిల్లా ప్రజలకు 78వ స్వాతం త్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం

# ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ప్రత్యేక ఆకర్షణగా ప్రభుత్వ శాఖల శకటాలు, స్టాళ్ళు - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



గుంటూరు(చైతన్యరథం): గుంటూరు పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరైన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. ఈ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కూటమి ప్రభుత్వం చేపట్టబోయే వివిధ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఈ ప్రదర్శనలు సాగాయి. రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించే విద్యాశాఖ, వ్యవసాయ, ఉద్యానశాఖ, 108, 104 అంబులెన్స్‌లు, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఆరోగ్యశాఖ, ఎన్టీఆర్ గృహనిర్మాణ సంస్థ, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, రవాణ శాఖ, మహిళాభివృద్ధి-శిశుసంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ, పారిశుద్ధ్యం, గుంటూరు నగర పాలక సంస్థ, మెప్మా, జల్ జీవన్ మిషన్, విపత్తు స్పందన, సేవల శాఖ, అగ్నిమాపక శకటాలు ప్రతిఒక్కరినీ ఆకట్టుకున్నాయి.

### చిన్నారులను ఆప్యాయంగా ముద్దాడిన మంత్రి లోకేష్



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గుంటూరులోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. "పాడుదామా స్వేచ్ఛ గీతిక" అంటూ గీతాలను ఆలపించారు. విజేతలుగా నిలిచిన వారికి మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. అంతకుముందు తన వద్దకు వచ్చిన చిన్నారులను మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించి ముద్దాడారు.

### స్టాల్స్ లో చీరలు, హ్యాండ్ బ్యాగ్, తేనె కొనుగోలు చేసిన లోకేష్

స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటుచేసిన 12 స్టాళ్లను మంత్రి నారా లోకేష్ సందర్శించారు. నైపుణ్యాభివృద్ధి శాఖ, చేనేత వస్త్ర ప్రదర్శన, మెప్మా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఏపీ సూక్ష్మ నీటి సాగు పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆయుష్ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా మూడు చీరలు, హ్యాండ్‌బ్యాగ్, తేనె, కారం పొడి, సున్ని ఉండలు, జ్యూట్ బ్యాగ్‌ను మంత్రి కొనుగోలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వారితో ఫోటోలు, సెల్ఫీలు దిగిన మంత్రి నారా లోకేష్. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.





























చైతన్యరథం





## దార్శనికతకు అద్దంపట్టిన

# అలంకృత శకటాలు

### ప్రభుత్వ ప్రత్యేక ఏర్పాట్లతో నగర ప్రజలకు వీనుల విందు

అమరావతి (చైతన్య రథం): విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వేదికగా సాగిన 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతను ప్రతిబింబించేలా రూపొందిన శకటాలను నగర ప్రజలు తిలకించేందుకు వీలుగా వేడుకల అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంనుంచి బెంజ్‌సర్కిల్, రామవరప్పాడు రింగ్, విజయాటాకీస్, ఓల్డ్‌బస్టాండ్, రాఘవయ్య పార్కు, బీఆర్ అంబేద్కర్ విగ్రహం తదితర ప్రాంతాల మీదుగా శకటాల ప్రదర్శన నిర్వహించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించిన శకటాలు

ప్రకృతి వ్యవసాయంతో మెరుగైన, స్థిరమైన భవిష్యత్తు సాధించాలన్న ఇతివృత్తంతో వ్యవసాయ శాఖ శకటాన్ని రూపొందించారు. రైతు సంక్షేమ ప్రభుత్వం.. రైతు సంతోషమే ధ్యేయమంటూ పశుసంవర్ధక శాఖ; చక్కని చదువులకు చంద్రన్న పాలనంటూ పాఠశాల విద్య; ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధిద్దాం.. క్యాన్సర్ రహిత దిశగా పయనిద్దామంటూ వైద్య ఆరోగ్య శాఖ శకటాలను రూపొందించారు. అన్నాడంటే చేస్తాడంతే.. మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయమంటూ సెర్ప్ శకటం; మహిళా శిశు సంక్షేమం, సాధికారత, సంరక్షణ చంద్రన్న ధ్యేయమంటూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటం రూపుదిద్దుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన ఉత్తేజం, నూతన శకం స్థాపన దిశగా పరిశ్రమల శాఖ శకటం; అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్ళ నిర్మాణం మన ప్రభుత్వం ఆశయమంటూ గృహ నిర్మాణం-టిడ్కో శకటం; అమరావతి, ఇది ప్రజా రాజధాని అంటూ సీఆర్డీఏ శకటాలను రూపొందించారు. అయితే, తొలి మూడు స్థానాల్లో పాఠశాల విద్యా శాఖ, పశు సంవర్ధక శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల శకటాలు నిలిచాయి.


















# రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా అడుగులు

- ప్రజలు మెచ్చేలా.. భావితరాలకు స్ఫూర్తిగా కూటమి పాలన
- శాంతిభద్రతల పటిష్ట అమలుకు ఎక్కడా రాజీపడేది లేదు
- మాదకద్రవ్య రహిత అంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేలా నిర్ణయాలు
- లక్షమంది యువతను సేంద్రీయ రైతులుగా తయారుచేస్తాం
- పెట్టుబడులకు వేదికగా పారిశ్రామికవేత్తలకు పూర్తి భరోసా
- ఏపీని అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- గత ప్రభుత్వంలో ప్రజాధనం దోపిడీ చేసిన వారిపై చర్యలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పవన్‌కళ్యాణ్ సందేశం




కాకినాడ(చైతన్యరథం): ఇంటి నుంచి నిర్భయంగా బయటకు వెళ్లిన ప్రతి ఆడబిడ్డ అంతే భద్రంగా ఇంటికి తిరిగిరావాలి.. దోపిడీలు, దౌర్జన్యాలు నశించే రోజులు సాకారం కావాలి.. రాజీ లేకుండా శాంతిభద్రతలు పటిష్టంగా అమలుజరగాలి.. యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్య రహిత అంధ్రప్రదేశ్ ఆవిష్కృతం కావాలి.. ఒక్కరి వద్దే సంపద జమయ్యే పద్ధతి పోవాలి.. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి.. పెట్టుబడులకు రాష్ట్రం స్వర్గసీమగా విరజిల్లా లి..ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమం ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగా లి.. ఇవే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యాలు అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సందేశమిచ్చారు. కాకినాడలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, డాగ్‌స్క్వాడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ ఏపీని దేశంలోనే అభి వృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా తీర్చిదిద్దేలా పాలనలో మార్పు తీసుకొస్తామని ఉద్ఘాటించారు. ప్రజలు మెచ్చే లా భావితరాలకు స్ఫూర్తి నింపేలా కూటమి పాలన సాగుతోందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం అంటే చాక్లెట్లు పంచుకోవడానికో, సెలవు దినంగా ఎంజాయ్ చేయడానికో కాదని, దేశం కోసం పోరాడిన ఎందరో త్యాగధనుల పోరాటాలను గుర్తు చేసుకోవాల్సిన సమయమని తెలిపారు.



## ఆంధ్రప్రదేశ్‌కు పునరుజ్జీవం పోస్తాం

సూపర్‌సిక్స్ అమలుతో పాటు రాష్ట్ర పునర్నిర్మాణానికి షణ్ముఖ వ్యూహంతో ముందుకు వెళుతున్నాం. 28 కేటగిరీల్లో ప్రజలకు సామాజిక పింఛన్లను కూటమి ప్రభుత్వం పెంచింది. కాకినాడ జిల్లాలో 17 కేటగిరీల్లో 2,77,594 మంది లబ్దిదారులకు పింఛన్లు అందిస్తున్నాం. ఆంధ్రుల అన్నపూర్ణగా భావించే డొక్కా సీతమ్మ పథకంతో జిల్లాలోని 1258 పాఠశాలల్లోని పిల్లలకు మధ్యాహ్న భోజనం అందజేస్తున్నాం. అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభి స్తున్నాం. జిల్లాలో మొత్తం 11 క్యాంటీన్లు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. ఇసుక విధానంలో మార్పులు చేసి ప్రజలకు అందుబాటులో ఇసుక ఉండేలా చర్యలు తీసుకున్నాం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0పథకంలో భాగంగా యూనిట్‌కు రూ.4 లక్షలు అంద జేస్తాం. పెండింగ్‌లో ఉన్న రూ.49 కోట్ల బిల్లులు చెల్లించే ఏర్పాటు చేస్తాం. జిల్లాలో 37 కౌంటర్లలో ప్రజలకు నిత్యావసర వస్తువులను తక్కువ ధరకే అందిస్తున్నామని తెలిపారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం

పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి, సర్పంచుల వ్యవస్థకు గౌరవం తీసుకురావడం, నిధు ల కొరత నుంచి బయటపడేయడంపై దృష్టి సారించాం. గత 34 ఏళ్లుగా స్వాతంత్ర్య, గణ తంత్ర దినోత్సవాల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు ఇస్తున్న రూ.100 నగదును రూ.10 వేలు చేశాం. మేజర్ పంచాయతీలకు ఇచ్చే రూ.250 నగదును రూ.25 వేలు చేశామని వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా వినియోగించుకునేలా రాష్ట్రం లోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి సభలు నిర్వహించి తీర్మానాలు చేస్తామని తెలిపారు. ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత తాగునీటి పథకం అమలుకు జల్‌జీవన్ మిషన్ నిధులను సమర్థ వంతంగా వినియోగించుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వంలో రూ.4 వేల కోట్లు కేవలం పైపులైను పనులకే వినియోగించారు.. దీనివల్ల ఎవరికీ లాభం లేకుండా పోయిందన్నారు. నిధులను దుర్వినియోగం చేసే వారు చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. యువతకు నైపుణ్యాల అభివృద్ధి కోసం దృష్టి సారించి వారికి ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని, 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. దానికి అనుగుణంగా పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలకు అనువుగా రాష్ట్రాన్ని తయారు చేస్తామని వెల్లడించారు.

## పారిశ్రామిక వేత్తలకు భరోసా

రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని..ఇటీవల కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో శాంతిభద్రతల అమలులో ఎక్కడా రాజీపడొద్దని గట్టిగా చెప్పామని తెలిపారు. టూరిజం, వైద్యం, పరిశ్రమల రంగంపై దృష్టి పెట్టడం ద్వారా ఉపాధి అవకాశా లను పెంపొందించవచ్చన్నారు. పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామిక వేత్తలకు పూర్తిస్థాయి భరోసాను కల్పిస్తామన్నారు. 972 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న రాష్ట్రంలో బ్లూ ఎకానమీ సృష్టించే అవకాశాలను అందిపుచ్చుకుంటామని తెలిపారు. అన్ని రంగాలు అభివృద్ధి చెంద దంతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి బాటలో నడవాలన్నదే సంకల్పమని ఉద్ఘాటిం చారు. యువత భవిష్యత్తుకు గ్యారంటీ ఉండాలి..వారి ప్రతిభకు సరైన దారి చూపిండాలి. లక్షమంది యువ సేంద్రీయ రైతులను తయారు చేయాలనే ఆలోచన ఉంది. వారు గ్రామా ల్లో వ్యవసాయం చేసే దిశగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

## సోషల్ మీడియాలో తప్పుగా మాట్లాడే వారిపై నిఘా పెడతాం

గత ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని.. మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకిందన్నారు. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకువచ్చి మాదకద్రవ్య రహిత రాష్ట్రాన్ని సాధించేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. సోషల్ మీడియాలో మహిళలను, ఆడబిడ్డలను కించపరిచేలా అసభ్యంగా మాట్లాడే వారిపై నిఘా పెడతామని.. పోస్టుల దగ్గర నుంచి మెసేజ్‌ల వరకు ఆడబిడ్డలపై వేధింపులకు పాల్పడే వారిని వదిలే ప్రసక్తి లేదని తెలిపారు. మహిళలపై దాడులు, నేరాల నివారణకు కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికా రులు ఈ విషయంలో స్వేచ్ఛగా పనిచేసేలా చూస్తాం... ఆడబిడ్డల రక్షణకు, వారిపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా ఉంటామని తెలిపారు.

## ఏడీబీ నిర్మించలేదు కానీ రుషికొండ కోటకు రూ.650 కోట్లు

రాజమండ్రి నుంచి కాకినాడ వైపు వచ్చే ఏడీబీ రోడ్డు నిర్మాణానికి రూ.390 కోట్ల ఖర్చు అవుతుంది. దీనివల్ల ఎందరికో మేలు జరుగుతుంది. ప్రయాణ సమయం తగ్గుతుంది. ఈ పనులను వదిలేసి రూ.650 కోట్లు ఖర్చు చేసి రుషికొండలో కోటను నిర్మించారు. ఏడీబీ రోడ్డు సమస్యను పరిష్కరించేలా చొరవ తీసుకుంటాం. శేషాచలం నుంచి తరలిస్తుండగా కర్ణాటక పోలీసులు రూ.140 కోట్ల విలువైన ఎర్రచందనం పట్టుకున్నారు. కనీసం దానిని రాష్ట్రానికి తీసుకొచ్చే చర్యలు గత ప్రభుత్వంలో చేపట్టలేదు. దానిని తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఇక జల్‌జీవన్ మిషన్ నిధుల్లో అపారమైన అవినీతి జరిగిం దని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి జేబులో వేసుకున్న వారిపై కచ్చితంగా చర్యలు ఉంటాయని చెప్పారు.

## యువతకు రాజకీయ అవకాశాలు

ఇస్రో తన సిద్ధాంతాల్లో ఎప్పటికప్పుడు కొత్త నాయకత్వాన్ని తయారు చేయడం ఆనందం కలిగింది. రాజకీయాల్లోనూ కొత్త నాయకత్వం రావాలి. భవిష్యత్ తరానికి నాయకులను తయారు చేసే బాధ్యతను ఇప్పటి నాయకత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.









# పేదల ఆకలి తీర్చేలా..!



రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు పున:ప్రారంభమయ్యాయి. తొలుతగా కృష్ణా జిల్లా గుడివాడలో గురువారం అన్న క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిచారు. చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి స్వయంగా సామాన్యులకు భోజనం వడ్డించారు. తరువాత చంద్రబాబు సతీసమేతంగా అక్కడే భోజనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కూడా అక్కడే భోజనం చేశారు.







## అన్నక్యాంటీన్లకు విరాళాల కోసం ఎస్‌బీఐలో ప్రత్యేక ఖాతా

### - అనూహ్య స్పందనతో ప్రభుత్వ నిర్ణయం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పున: ప్రారంభమైన అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇచ్చే విషయంలో విశేష స్పందన వస్తోంది. రాష్ట్ర ప్రభు త్వం మొత్తం 203అన్న క్యాంటీన్‌లు ప్రారంభించ బోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గురువారం గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 99చోట్ల అన్న క్యాంటీన్‌లు ప్రారంభించ నున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సెప్టెంబరు చివరి నాటికి మొత్తం 203 అన్న క్యాంటీన్‌లు ప్రారంభిం చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్న క్యాంటీన్ పున:ప్రారంభంపై మంచి స్పందన వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి. సాధారణ ప్రజలు, పారిశ్రామిక వేత్తలు, వృద్ధులు సైతం తరలి వచ్చి అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇస్తున్నారు. బుధవారం ఒక్కరోజే రూ. 2కోట్లకు పైగా విరాళం ప్రభుత్వానికి అందింది. వివిధవర్గాల ప్రజలు, సంస్థలు విరాళాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో అన్న క్యాంటీన్‌ల నిర్వహణ చూస్తున్న మునిసిపల్ శాఖ విరాళాల స్వీకరణకు ప్రత్యేకంగా బ్యాంక్ ఖాతా తెరిచింది. విరాళాలు పంపించాలనుకునేవారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఖాతాకు నేరుగా ఆన్‌లైన్ విధానంలో లేదా చెక్ రాసి పంపవచ్చు.

**ఖాతా వివరాలు:**

**Name:- ANNA CANTEENS**
**A/C.no.37818165097**
**Branch:- SBI,CHANDRMOULI NAGAR, GUNTUR**
**IFSC : SBIN0020541**

ఈ అకౌంట్‌కు విరాళాలు పంపవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. గుడివాడలో జరిగిన అన్న క్యాంటీన్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఈ వివరాలు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో ఒక స్ఫూర్తి నింపేలా అన్న క్యాంటీన్ల నిర్వహణ ఉంటుందని సీఎం అన్నారు.

## నేడు సీఎం చంద్రబాబుతో

## టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్ భేటీ

**- సీఐఐ ప్రతినిధులు కూడా**

అమరావతి(చైతన్యరథం): టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్ శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ కానున్నారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఉదయం 10.30 గంటలకు సమావేశం జరుగుతుంది. అనంతరం భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రతినిధుల బృందం కూడా సీఎం చంద్రబాబును కలవనుంది. సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ నేతృత్వంలో సీఎంతో సంస్థ ప్రతినిధులు భేటీ కానున్నారు.

## ఏపీ ఐపీఎస్ క్యాడర్ సంఖ్య పెంపు

**144 నుంచి 174కు పెంచిన కేంద్రం**

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ క్యాడర్ సంఖ్యను 144 నుంచి 174కు పెంచుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం గెజిట్లో ప్రచురించింది. క్యాడర్ పెంపు వల్ల రాష్ట్రానికి అదనంగా మరో 30 మంది ఐపీఎస్ అధికారులను కేంద్రం కేటాయించనుంది. సీనియర్ డ్యూటీ పోస్టుల్లో 95 మంది అధికారులను, కేంద్ర డిప్యుటేషన్‌కు రిజర్వుగా 38 మందిని, రాష్ట్రాల డిప్యుటేషన్‌కు రిజర్వుగా 28 మందిని కేటాయించింది. డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా 121 మందిని, పదోన్నతుల ద్వారా 53 మంది ఐపీఎస్ అధికారులను ఇవ్వనుంది. వీటికి సంబంధించిన వివరాలన్నీ గెజిట్ నోటిఫికేషన్లో ప్రస్తావించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**కీర్తిచక్ర పురస్కార గ్రహీత రామగోపాల్‌నాయుడికి**

## మంత్రి లోకేష్ అభినందనలు



అమరావతి(చైతన్యరథం): దేశ రక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడి కీర్తిచక్ర పురస్కారం అందుకున్న శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన మేజర్ మళ్ల రామగోపాల్ నాయుడికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. గత ఏడాది అక్టోబర్ 26న జమ్ము, కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద భారత్ సైన్యంలోని కంబాట్ బృందానికి నాయకుడిగా విధులు నిర్వర్తిస్తున్న మేజర్ మళ్ల రామగోపాల్ అత్యంత ధైర్యసాహసాలతో పోరాడి మన దేశంలో చొరబడేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు ఉగ్రవాదులను హతమార్చాడు. ఒక పక్క తన బృందంలోని సైనికులను కాపాడుకుంటూనే.. మరోపక్క ఉగ్రవాదులను ఎదుర్కొని వారిని హతమార్చిన నాయుడికి ప్రతిష్ఠాత్మకమైన కీర్తిచక్ర పురస్కారం ప్రకటించారు. నాయుడు గురువారం స్వాతంత్ర్య దినోత్సవం రోజున పురస్కారం అందుకున్న సందర్భంగా మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆడుదాం ఆంధ్రలో అవినీతి

**మాజీ మంత్రులు రోజా, కృష్ణదాస్‌పై విచారణ**

అమరావతి: మాజీ మంత్రులు ఆర్కే రోజా, ధర్మాన కృష్ణదాస్‌పై విచారణ జరపాలని ఎన్టీఆర్ జిల్లా సీపీని సీఐడీ ఏడీజీ గురువారం ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో ఆ ఇద్దరు వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని, చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐడీకి ఆట్యాపాట్య సంస్థ సీఈవో ప్రసాద్ ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రసాద్ ఫిర్యాదు మేరకు సీఐడీ ఏడీజీ విచారణకు ఆదేశించారు.

## అర్థవంతమైన చర్చలతోనే

# చట్టసభలకు గౌరవం



- అమరావతిలో స్వాతంత్ర్య వేడుకలు హర్షణీయం
- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- అసెంబ్లీ ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ఉభయసభల్లో ప్రజా సమస్యలపై అర్థవంతమైన, ఫల వంతమైన చర్చలు జరగాలని అప్పుడే ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనాలైన చట్ట సభలకు మరింత గౌరవం పెరుగుతుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొ న్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాజధాని అమరావతిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛాయుత జీవనమని గుర్తు చేశారు. ఈ శుభవేళ ప్రతి పౌరుడు దేశం పట్ల బాధ్యతాయుతంగా తన కర్తవ్యాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి దేవాలయాలుగా భాసిల్లే చట్టసభల్లో ముఖ్యంగా రాష్ట్ర అసెంబ్లీ ఉభయసభల్లో ప్రజా సమస్యలకు సంబంధించిన అనేక అంశాలపై అర్థవంతమైన, ఫలవంతమైన చర్చలు జరిగినప్పుడే చట్ట సభలపై మరింత గౌరవం పెరుగుతుందని పేర్కొ న్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, ఉప కార్యదర్శులు పి.వి.సుబ్బారెడ్డి, రాజ్‌కుమార్, పలువురు అసెంబ్లీ అధికా రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







**టీడీపీ వీరాభిమాని తుమ్మల సత్య చికిత్సకు**

## సింగపూర్ తెలుగు ఫోరం విరాళం

అమరావతి(చైతన్యరథం): కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న టీడీపీ వీరాభిమాని తుమ్మల సత్యకు సింగపూర్ తెలుగు ఫోరం సభ్యులు రూ. 2,14,000 విరాళంగా అందించారు. తుమ్మల సత్య చికిత్స కోసం సింగపూర్ తెలుగు ఫోరం సభ్యులను సహాయం కోరగా వారుస్పందించి విరాళాలు సేకరించి రూ.2,14,000 చెక్కును గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ ఫోరం సభ్యులు మనోహర్ ఇంటూరి, నవీన్ గుంటుపల్లి, గుంటుపల్లి రమేష్, పొన్నికంటి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్‌ల ప్రారంభ పండుగకు ఏర్పాట్లు పూర్తి

- **నేడు ఉదయం 7.30 కి క్యాంటీన్లు ప్రారంభించనున్న ప్రజాప్రతినిధులు**
- **ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి నారాయణ**

నెల్లూరు(చైతన్యరథం): అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్‌లను ముఖ్య మంత్రి చంద్రబాబు గురువారం గుడివాడలో లాంఛనంగా పునఃప్రారంభించారు.. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశం తో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి తొలుత ఒక క్యాంటీన్ ప్రారంభించగా మొదటి దశలో మిగిలిన మరో 99క్యాంటీన్లును పండుగ వాతావ రణంలో శుక్రవారం ఉదయం ప్రారంభించేందు కు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. క్యాంటీన్ల ప్రారంభ ఏర్పాట్ల పై నెల్లూరులోని తన క్యాంప్ కార్యాలయం నుంచి మంత్రి నారాయణ గురువా రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుర పాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ హరి నారాయణన్ తో పాటు క్యాంటీన్ల ప్రారం భిస్తున్న మున్సిపాలిటీల కమిషనర్లు, హరేకృష్ణ మూవ్ మెంట్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారాయణ సమీక్షించి పలు సూచనలు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఉదయం అల్పాహారం సమయంలో.. 7.30 గంటలకు 99 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. ఆయా క్యాంటీన్లు ఉన్న ప్రాంతా ల్లోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు ఇతర ప్రజాప్రతినిధులంతా ప్రారంభ కార్యక్రమం లో పాల్గొనేలా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. క్యాంటీన్ లకు వచ్చే లబ్ధిదారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సరిగా ఉన్నాయా లేదా అనేది మరోసారి పూర్తిగా పరిశీలించాలని సూచించారు. ఇక ఆహారం సరఫరా, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై హరే కృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. క్యాంటీన్ కు వచ్చిన వారు కేవలం ఐదు రూపాయలతో కడుపు నిండి ఆనందంగా తిరిగి వెళ్లేలా చక్కటి ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ సూచించారు.





## గవర్నర్ తేనీటి విందులో

# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్ భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆతిథ్యం ఇచ్చిన ఎట్ హెూం (తేనీటి విందు) కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గవర్నర్‌కు చంద్రబాబు, లోకేష్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గవర్నర్‌కు మంత్రులను లోకేష్ పరిచయం చేయగా ఆయన కొద్దిసేపు వారితో ముచ్చటించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులను మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించి వారితో కాసేపు ముచ్చటించారు.




















ఎందరో మహనీయుల

## త్యాగఫలం స్వాతంత్ర్యం

- సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతం త్ర్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నా రు. 'ఎక్స్'(ట్విట్టర్) వేదికగా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణంలో అందరూ భాగ స్వాములు కావాలని చంద్రబాబు పిలుపుఇచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు నా శుభాకాంక్షలు.



ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. వివిధ జాతులు, మతాలు, కులాలు కలిసి ఏకతాటిపై నడిచే అద్భుత దేశం మనది. ఎప్పటికప్పుడు నూతన లక్ష్యాల ను నిర్దేశించుకుంటూ ప్రగతిపథంలో సాగుతున్న మన దేశం ప్రపంచానికే ఆదర్శం. అణగారిన వర్గాలను అక్కున చేర్చుకుంటూ, తాడిత, పీడిత ప్రజలకు అండగా నిలుస్తూ, బలహీనులకు ధైర్యాన్నిస్తూ ముందుకు సాగాల నేది పెద్దలు మనకు నేర్పినపాఠం. అందుకు అనుగుణం గానే మనం అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి ఫలాలను అందరికి అందించే బృహత్‌బాధ్యతతో ముందుకు సాగు తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణంలో అంద రూ భాగస్వాములుకావాలని ఆకాంక్షిస్తూ,ఈ స్వాతంత్ర్య దినోత్సవం జనజీవితాలకు కొత్త వెలుగులు పంచాలని మనసారా కోరుకుంటున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు.

ముమ్వన్నెల పతాకంలా

## కలిసి మెలిసి ఉందాం

అమరావతి: అంతకుముందు ఎక్స్ వేదికగా ప్రజలకు లోకేష్ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆనందాలు నిండుగా సాగే జెండా పండగ మన దేశ సమత, మమతలకు నిదర్శనం. సమరయోధుల త్యాగ ఫలం మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమాలకు పాటుపడి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుదాం. శాంతి, సామరస్యాలతో మెలుగుతూ ముమ్వన్నెల పతాకంలా కలిసి మెలిసి ఉందామని లోకేష్ పిలుపు ఇచ్చారు.



నేడు లోకేష్ చేతుల మీదుగా

## రెండు అన్న క్యాంటీన్లు ప్రారంభం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రెండు అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. ఉదయం 7:00 గంటలకు తాడేపల్లిలోని నులకపేటలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 7.30 గంటలకు మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు.

ఎన్టీఆర్ ఆశయాలు, బాబు ఆలోచనలతో

# అభివృద్ధి పథం

- పాలనను గాడిలో పెట్టడమే త్యాగధనులకు నిజమైన నివాళి
- స్వాతంత్ర్య వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో త్రివర్ణ పతాకం అవిష్కరణ







మంగళగిరి(చైతన్యరథం): ఎన్టీఆర్ ఆశయాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ఆలోచనా విధానాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితమే స్వాతంత్ర్య ఫలమన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా పాలన అందిస్తూ.. వ్యవస్థ నిర్మాణం చేసుకుంటూ ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. నిర్వీర్యమైన పాలనను గాడిలో పెట్టడమే ప్రాణత్యాగం చేసిన వాళ్లకు నిజమైన నివాళి అని ఉద్ఘాటించారు. గత ఐదేళ్లు విధ్వంసం, అరాచక పాలన రాజ్య మేలిందని, బ్రిటిష్ పాలనలో రూ.45 లక్షల కోట్లు దోచుకుంటే గత వైకాపా ప్రభు త్వం అంతకంటే ఎక్కువ దోపిడీ చేసిందన్నారు. పాలనను గాడిలో పెట్టేందుకు చంద్రబాబు కృషిచేస్తున్నారని తెలిపారు.



## లాల్‌జాన్‌బాషాకు నివాళి

అనంతరం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎంపీ లాల్‌జాన్‌బాషా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి.జనార్దన్, వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాద్ అహ్మద్, నేతలు దేవతోటి నాగరాజు, సప్తగిరి ప్రసాద్, పాతర్ల రమేష్, చప్పిడి రాజశేఖర్, కుప్పం రాజశేఖర్, బుచ్చి రాంప్రసాద్, ఎ.వి.రమణ, మన్నవ సుబ్బారావు, పరుచూరి కృష్ణ, హసన్ బాషా, హనుమంతరావు, దేవినేని శంకర్‌నాయుడు, సర్వానాయుడు, రాజేంద్రప్రసాద్, ఎస్పీ సాహెబ్, భాస్కరరావు, మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# త్యాగధనుల పోరాటాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకూర్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ





అమరావతి(చైతన్యరథం): స్వరాజ్యం, స్వపరిపాలన భారతీయుల జన్మహక్కు అంటూ స్వాతంత్ర్య సాధనకు ప్రాణాలకు ఎదురొడ్డి వలస వాదుల పాలన నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహనీయులను స్మరించుకోవాల్సిన శుభదినం స్వాతంత్ర్య దినోత్సవమని హైకో ర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి హైకోర్టులో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చీఫ్ జస్టిస్ పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సందేశమిస్తూ త్యాగధనుల దేశభక్తి, జాతీయవాదం భావితరాలకు స్ఫూర్తిదా యకమన్నారు. ఆగస్టు 15 చారిత్రాత్మకమైన దినమని, ప్రజాస్వామ్యం వ్యవస్థకు గట్టి పునా దులు పడటంతో పాటు గత స్వపరిపాలన వ్యవస్థకు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు. అధికార వికేంద్రీకరణ, ఎన్నికలు, పార్లమెంటరీ, న్యాయవ్యవస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసం, నమ్మకంతోనే ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్ల శాతం పెరగడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. దేశ ప్రజలకు న్యాయం, సమాన త్వం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందజేయాలనే లక్ష్యంలో భాగంగా న్యాయవ్యవస్థ ఆటంకాల ను అధిగమించడం జరుగుతుందన్నారు. సాధారణ ప్రజలకు న్యాయాన్ని నిరాకరించడం, ఆలస్యం చేయడం, ప్రజా ప్రయోజనాల వాజ్యాలకు సంబంధించిన కేసుల సత్వర పరిష్కా రానికి ప్రత్యామ్నాయ వివాద యంత్రాంగం, డిజిటల్ టెక్నాలజీ ఏర్పాటు వంటివి న్యాయ వ్యవస్థలో సానుకూల అభివృద్ధికి ఉదాహరణగా నిలుస్తాయన్నారు. వేడుకల్లో హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్.ద్వార కానాథ్‌రెడ్డి, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పలువురు హైకోర్టు న్యాయమూ ర్తులు, వారి కుటుంబసభ్యులు, అదనపు అడ్వొకేట్ జనరల్ సాంబశివప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఏపీ జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో జాతీయ జెండా, ఐకానిక్ వేదిక చిరస్మరణీయం

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర**



కావలి(చైతన్యరథం): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కావలి పట్టణం లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నేతృత్వంలో సొంత ఖర్చులతో నిర్మించిన 100 అడుగుల జాతీ య జెండా ఐకానిక్ వేదిక ప్రారంభానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీద మాట్లాడు తూ 1915 నుంచి 1946 వరకు గాంధీ మూడు దఫాలు(కావలి, అల్లూరు, బిట్రగుంట)లో అడుగు పెట్టిన చారిత్రక గడ్డ...అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన చారిత్రక నేల కావలి అని పేర్కొన్నారు. దేశస్థాయిలో విద్యారంగ ప్రస్తావన వచ్చినప్పుడు వినిపించే పేరు కావలి అని, ఇక్కడి విద్యాసంస్థల ప్రస్తావన వచ్చినప్పుడు తొలిగా గుర్తొచ్చే సంస్థ విశ్వోదయ అన్నారు. కావలి ఎమ్మెల్యేగా గతంలో పనిచేసిన ఏ ఒక్కరికీ సాధ్యం కాని ఘనత ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికే దక్కిందన్నారు. ఐ లవ్ కావలి పేరుతో సెల్ఫీ ఐకానిక్ పాయింట్, కావలికి ప్రాతినిధ్యం వహించిన మహనీయులు, స్వాతంత్ర్యం కోసం శ్రమించిన సమరయోధులు, ఈ ప్రాంత ప్రతిష్టను ఇనుమడింపచేసిన గొప్ప వ్యక్తుల చిత్రాలతో రూపొందిన ఐకానిక్ వేదిక భావితరాలకు స్మరణీయమని ప్రశంసించారు. సినీ రంగంలో ప్రతి నాయకుడుగా మన్ననలు పొందిన రాజనాల మొదలుకుని రామచంద్రారెడ్డి వరకు అందరి చిత్రాలను పైలాన్ ద్వారా పరిచయం చేసిన కావ్య కుటుంబసభ్యులను అభినందించారు. నియోజక వర్గం అభివృద్ధి కోసం తపన పడుతున్న తండ్రి ఆశయ సాధనకు వారి పిల్లలు తోడ్పాటు అందించడాన్ని ప్రశంసించారు. ఐదేళ్ల క్రితం ఇదే ప్రాంతంలో కూల్చివేతలతో పాలన మొదలైందని, నేడు ఇదే చోటున జాతీయ భావం పెంపొందేలా తలపెట్టిన బృహత్తర కార్యక్రమం సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాలు రాష్ట్ర మంతటా తలపెట్టేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. కావ్య కృష్ణారెడ్డి నేతృ త్వంలో రానున్న నాలుగేళ్లలో కావలి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.




## అమెరికాలో భారత్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- 100 అడుగుల త్రివర్ణ పతాకంతో భారీ పరేడ్
- ఏఐఏ, బోలీ 92.3 ఆధ్వర్యంలో కార్యక్రమాలు




అమెరికా(చైతన్యరథం): అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్ (ఏఐఏ), బోలీ 92.3 ఆధ్వర్యంలో అమెరి కాలోని డౌన్‌టౌన్ శాన్‌జోస్ వీధుల్లో మొదటిసారిగా భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కుని గురువారం పరేడ్ నిర్వహించారు. దీనికి బే ఏరియాలోని 45కు పైగా భార తీయ సంస్థలు మద్దతు తెలిపాయి. 100 అడుగుల భారత జెండాతో 10,000 మంది భారతీయులు రంగు రంగుల దుస్తులతో శాన్‌జోస్ డౌన్‌టౌన్ లో లయ బద్ధంగా పరేడ్ చేస్తూ అద్భుత దృశ్యాన్ని నెలకొల్పారు. భారతీయ సంస్కృతి, కళా రూపాలను ప్రదర్శించడం, ప్రచారం చేయడం స్వదేశ్ యొక్క ముఖ్య నినాదాల లో ఒకటి. 300మంది పిల్లలు శాస్త్రీయ, చలనచిత్ర నృత్యాలలో పాల్గొన్నారు. ఏఐఏ రాక్‌స్టార్ గాన పోటీ విజయవంత మైంది. క్యారమ్స్, చదరంగం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజే తలకు కళాశాల విద్య కోసం స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

### పాల్గొన్న భారత్ కాన్సుల్ జనరల్

భారత కాన్సుల్ జనరల్ (ఎస్ఎఫ్‌వో) కె.శ్రీకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, మన వారసత్వం, సంస్కృతిని కాపాడటంలో ఏఐఏ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా శాన్‌జోస్ మేయర్ మాట్ మహన్ సంయుక్త జెండాను ఎగురవేసి శు భాకాంక్షలు తెలిపారు. సిలికాన్ వ్యాలీ అంతటా 50 మందికిపైగా ఎన్నికైన అధికారులు (మేయర్‌లు, సిటీ కౌన్సిల్ సభ్యులు, అసెంబ్లీ సభ్యులు, ఇతరులు) శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఐఏ ఝాన్సీరెడ్డికి ఉమెన్ లీడర్ అవార్డు, ప్రముఖ సంగీత విద్వాంసుడు, జాతీయ అవార్డు గ్రహీత మహేష్ కాలేకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేశారు. అద్భుతమైన విజయ భారత్ - రాష్ట్ర నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు, ఫైర్ షో, లైవ్ సింగింగ్ కచేరీ, ఢీ సంగీతంతో వేడు కలను ఆస్వాదించారు. వేడుకల్లో సంజీవ్ గుప్తా సీపీఏ గ్రాండ్ స్పాన్సర్, ప్లాటినం స్పాన్సర్ నాగరాజ్ అన్నయ్య, ట్రావెలోపాడ్ (ట్రావెల్ పార్టనర్), లర్నిగో (ఎడ్యుకేషన్ పార్టనర్), గోల్డ్ స్పాన్సర్ పర్కాస్, నమస్తే ఆంధ్ర (మీడియా పార్టనర్), ఇతర స్పాన్సర్‌లలో ఐసీఐసీఐ బ్యాంక్, ఆన్ షోర్ కరే, జ్యోతిష్య పండిట్ విష్ణు, అజాద్ ఫైనాన్షియల్స్ ఉన్నారు.







చైతన్యరథం



విజయవాడ అశోక్‌నగర్ టీడీపీ కార్యాలయంలో..



ఎమ్మెల్యే సుజనా చౌదరి ఏర్పాటు చేసిన ఆరోగ్య పరీక్ష శిబిరంలో పాల్గొన్న నేతలు



కర్నూలు టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న దృశ్యం



కందుకూరులో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల దృశ్యాలు



మంత్రాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలు




మడకశిరలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలు

## మహనీయుల త్యాగఫలమే

# స్వాతంత్ర్యం

- స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్
- వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

విజయవాడ, చైతన్యరథం: బ్రిటీష్ వారి చేతుల్లో చిక్కున్న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందంటే దానిలో ఎందరో మహనీయుల త్యాగఫలం ఉందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అహింస అనే ఆయుధంతో మహాత్మాగాంధీ గొప్ప ఉద్యమం చేశారని, అహింసతో ఏదైనా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గురువారం అశోకనగర్‌లోని తూర్పు తెదేపా కార్యాయలంలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ పాల్గొని గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి, మిఠాయిలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మాజీ మేయర్ తాడి శకుంతల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, సలిమిశెట్టి రాజామణి, ఎం.ఏ.ఖాలీక్, మెరకనపల్లి నాగేశ్వరావు, వై.రవీంద్ర, చలసాని రోజా, గుండు శ్రీను, అంబడిపూడి దుర్గమ్మ, మోహనరావు, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే బోండా ఉమా..

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పిల్లలకు మిఠాయిలు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.

### విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే యలమంచిలి సుజనా చౌదరి ఏర్పాటు చేసిన ఆరోగ్య పరీక్ష శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎం.పి కేశినేని శివనాథ్(చిన్ని), రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ పాల్గొన్నారు.

### తిరుపతి పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో..

తిరుపతి పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఎగురవేశారు. ఆరణి శ్రీనివాసులు, టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### కందుకూరులో త్రివర్ణ పతాక రెపరెపలు

కందుకూరు పట్టణంలో 78వ స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా నిర్వహింరు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### మడకశిర నియోజకవర్గంలో..

మడకశిర మండలం గుండుమలలోని పాలిటెక్నిక్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

### భీమవరం టీడీపీ కార్యాలయంలో..

భీమవరం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొనగా జిల్లా పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### జగ్గయ్యపేట పట్టణంలో ..

జగ్గయ్యపేటలోని హైస్కూలులో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక నాయకులు, స్కూల్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు.

### ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

రాజమహేంద్రవరంలో ఎన్డీయే కూటమి అధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. స్థానిక పుష్కరాల రేవు దగ్గర నుంచి గోదావరి గట్టున ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వరకూ సాగిన ఈ ర్యాలీకి రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, అధ్యక్షులు వై శ్రీను తదితర కూటమి నాయకులతో కలిసి శాంతికి చిహ్నమైన పావురాలను ఎగురవేసి ర్యాలీ ప్రారంభించారు.

### కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో..

కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు జాతీయ జెండాను ఎగరవేశారు. టిడిపి నాయకులు పెంకే శ్రీనివాస్ బాబా, మల్లిపూడి వీరు, వనమాడి మోహన్ వర్మ, గదుల సాయిబాబా, కొల్లాబత్తుల అప్పారావు, చిక్కాల అబ్బు తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బోండా పుస్తకాల పంపిణీ



తిరుపతి పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం



భీమవరం టీడీపీ కార్యాలయం వద్ద
గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం



జగ్గయ్యపేటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



రాజమహేంద్రవరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో జెండా వందనం

# పేదల ఆకలి తీర్చేది టీడీపీనే

◆ అన్న క్యాంటీన్ల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గద్దె అనురాధ




విజయవాడ, చైతన్యరథం: పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. గురువారం 11వ డివిజన్ పటమట రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభ ఏర్పాట్లను ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ కలిసి పరిశీలించారు. శుక్రవారం ఉదయం నుంచి అన్న క్యాంటీన్లు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నారని తెలిపారు. పేదలకు అన్నం పెట్టి కడుపు నింపే మంచి కార్యక్రమాన్ని వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పేదలపై కక్ష సాధింపుతో రద్దు చేశారని అన్నారు.

పేదలకు కేవలం రూ.5కే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం ఇస్తారని చెప్పారు. పేదలు, ఇంట్లో భోజనం వండుకోలేని వారికి ఈ అన్న క్యాంటీన్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అక్షయ పాత్ర సంస్థ వారు కేవలం సర్వీస్ ఛార్జీ తీసుకుని ఉచితంగా భోజనం పెడుతున్నారని చెప్పారు. ఒక్కొక్క అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు 1500 మంది ఆకలి తీరుతుందన్నారు. కేవలం సంక్షేమ పథకాలను ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ధి పొందుదామని చూసిన జగన్‌కు ప్రజలు సరైన బుద్ధి చెప్పారన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పిల్లల కేరింతల మధ్య ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబునాయుడుని చూస్తే చాలా ముచ్చటగా ఉందన్నారు.

కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ రాష్ట్రానికి ఈరోజు నిజమైన స్వాతంత్ర్య దినోత్సవమని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రానికి స్వాతంత్ర్యం లేదన్నారు. రాష్ట్రాన్ని రక్షించే నాయకుడిగా చంద్రబాబు నాయుడు వచ్చారన్నారు.

పేదలు ఎక్కువగా ఉండే తూర్పు నియోజకవర్గ పరిధిలో నాలుగు అన్న క్యాంటీన్లను ప్రారంభించు కుంటున్నామని చెప్పారు. వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని, అయినా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ పథకాలు ఆపకుండా ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోనేరు రాజేష్, చెన్నుపాటి గాంధీ, పామర్తి కిషోర్, జాస్తి సురేష్, కాటూరి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



## మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఉదారత

◆ పేదల దాహార్తి తీర్చడానికి

### తొలి నెల వేతనం విరాళం

మడకశిర, చైతన్యరథం: మడకశిర ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి క్షణం విశ్రాంతి లేకుండా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేదలకు అండగా నిలిచేందుకు మరోసారి ఉదారత చాటుకున్నారు. పట్టణంలో ఇంటింటికీ తాగునీటి కొళాయి వేసుకోవడానికి పన్ను చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పేదలకు తన సొంత డబ్బుతో పన్ను చెల్లించి కొళాయిలు వేసుకోవడానికి తన తొలి వేతనాన్ని రూ. 1.75 లక్షలు విరాళంగా అందించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే రాజు, సతీమణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి చెక్కు రూపంలో మున్సిపాలిటీ అధికారులకు అందజేశారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చేయని విధంగా వేతనాన్ని విరాళంగా అందించి గొప్ప మనస్సు చాటుకున్నారు. పట్టణంలో కొళాయి లేని ఇల్లు ఉండకూడదని, ప్రతి పేదవాడికి సురక్షితమైన తాగునీరు అందించాలనే గెలిచిన మొదటి నెలలోనే ఎమ్మెల్యే ఆర్థిక స్తోమత లేని పేద నిరుద్యోగులకు ఉచితంగా డీఎస్సీ శిక్షణ కార్యక్రమం ప్రారంభించి వారికి అండగా నిలిచారు.



## ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో టీడీపీలో చేరికలు

*మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ సహా 9 మంది కౌన్సిలర్లు*

హిందూపురం, చైతన్యరథం: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజతో సహా 9 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురాన్ని మరింత అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో టీడీపీలో చేరామని తెలిపారు. పార్టీలో చేరిన కౌన్సిలర్లలో నసీరా బాను, గిరికుమార్, సునీత, ఇంద్రజ, పరుశురాం, ఆయూబ్, మల్లికార్జున, షేక్ రేష్మ భాను, నాగమణి ఉన్నారు.

## వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ

*- సెప్టెంబర్ 4 నుంచి కోవూరు నియోజవర్గంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు*

కోవూరు, చైతన్యరథం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కోవూరు నియోజకవర్గానికి చెందిన 40 మంది దివ్యాంగులకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్ళు పంపిణీ చేశారు. కోవూరు మండలం లేగుంటపాడులో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ట్రై సైకిళ్ల పంపిణీ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కోవూరు నియోజకవర్గానికే పరిమితం కాదని, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా నడవలేని దివ్యాంగులను గుర్తించి ట్రై సైకిళ్ళు అందచేస్తామన్నారు. ఈ ట్రై సైకిళ్లలో ఒక్క రూపాయి ఖర్చుతో 35 కిలోమీటర్లు ప్రయాణించ వచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు.



అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామాలలో తిరిగినప్పుడు నడవలేని దివ్యాంగులను చూచి చలించి పోయానన్నారు. ప్రస్తుతం కోవూరు నియోజకవర్గ పరిధిలో 40 మందిని గుర్తించి ట్రై సైకిళ్ళు ఇస్తున్నామని, ఇంకెవరికైనా అవసరమైతే రెండో విడతలో అందచేస్తామన్నారు. రానున్న సెప్టెంబర్ 4వ తేదీ నుంచి కోవూరు నియోజకవర్గంలో 35 ఏళ్ళు పైబడ్డ మహిళలకు విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచితంగా పింక్ బస్ ద్వారా గ్రామాలకు వచ్చి క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పింక్ బస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు, విడవలూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట మండలాలకు చెందిన టీడీపీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి రాజ గోపాల్ రెడ్డి, అమరేంద్ర రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, నాగరాజా, సూరా శ్రీనివాసులురెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి తదితరులు పాల్గొన్నారు.




ఒంగోలులో మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసు ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



కొత్తవలసలో డిఫెన్స్ అకాడమీ కాలేజీ నందు స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి.. అనంతరం ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నెల్లూరులోని ప్రగతి మహా విద్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సీఎస్, పోలీస్ ఉన్నతాధికారుల గ్రూప్ ఫొటో.









